రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## శాంతి భద్రతల పరిరక్షించడంలో పోలీస్ శాఖ కృషి అమోఘం



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
శాంతి భద్రతలు పరిరక్షించడంలో పోలీస్ శాఖ చేస్తున్న కృషి ఎంతో అమోఘమని జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వికారాబాద్ పట్టణ కేంద్రంలో పోలీస్ శాఖ నేతృత్వంలో నిర్వహించిన తెలంగాణ రన్‌ను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ .మెతుకు ఆనంద్ ,జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ కోటిరెడ్డిలు ఎన్టీఆర్ చౌరస్తాలో జెండా ఊపి ప్రారంభించారు.తెలంగాణ రన్‌లో జిల్లా అధికారులు,ప్రజాప్రతినిధులు, యువకులు విద్యార్థులు,పోలీస్,మున్సిపల్ సిబ్బంది,వాకర్స్ ,క్రీడాకారులు అతిథులతో కలిసి ఆలంపల్లి చౌరస్తా వరకు తెలంగాణ రన్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో పరుగెడుతూనే అభివృద్ధిలో దేశంలోనే ముందు వరుసలో ఉన్నామన్నారు.ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ రాష్ట్రాన్ని దేనికోసమైతే ఏర్పాటు చేసుకున్నామో ఆ దిశగా ప్రయాణించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మాట్లాడుతూ.... రాష్ట్రభివృద్ధిలో పోలీస్ శాఖ చాలా కీలక పాత్ర పోషిస్తుందన్నారు.రాష్ట్రాల నుండే కాకుండా ఇతర దేశాల నుండి పెట్టుబడులకు రావడం అంటే మన రాష్ట్రం పెట్టుబడులకు ఎంత సురక్షితము చెప్పకువచ్చారు.ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ....తెలంగాణలో పోలీస్ శాఖలో ఎన్నో సంస్కరణలు చేపట్టి రాష్ట్ర ప్రభుత్వం అందరిని కార్యోన్ముకులను చేసింది అన్నారు.అనంతరం తెలంగాణ రన్ సందర్భంగా పాల్గొన్న వారిలో ప్రథమ ,ద్వితీయ ,తృతీయ బహుమతులను ప్రకటించి మెమొంటోలను అందజేశారు. తెలంగాణ సాంస్కృతి సారధి,పోలీస్ శాఖ కళాబందాలు ఆలరించిన గేయాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.తెలంగాణ రన్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్, మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర,రెవెన్యూ డివిజన్ అధికారి విజయ కుమారి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ ,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఉపేందర్,ఎంపిడివో సత్తయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రజావాణి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో జడ్పి సీఈఓ జానకి రెడ్డి జిల్లా పంచాయతీ రాజ్ అధికారి తరుణ్ కుమార్ తో కలిసి నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 113 దరఖాస్తులను ఆయన స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణికి వస్తున్న ప్రతి ఒక్కరి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు సత్వరం చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆరోపణలు అవాస్తవం : ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

**కొడంగల్, జూన్ 12, ప్రభాతవార్త :** భూ విక్రయాలకు సంబంధించి మీడియా మాద్యమాలలో తనపై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని వాటిని ఖండిస్తున్నట్లు వికారాబాద్ జిల్లా కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి కొడంగల్ పురపాలక కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఉప్పర్‌పల్లి పరిధిలో తనకు గజం భూమి కూడ లేకున్నా తాను ఇంద్రపాల్‌రెడ్డికి భూమి ఎలా విక్రయిస్తానని ప్రశ్నించారు. భూమి విక్రయిస్తే అగ్రిమెంట్ పేపర్‌లు చూయించాలని లేనిచో పరువు నష్టం కలిగించిన సదరు వ్యక్తిపై క్రిమినల్ కేసులు నమోదయ్యేలా కోర్టుకు ఈడుస్తానని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఇంద్రపాల్‌రెడ్డి ఒక చీటర్ అని... తనకు మూడున్నర కోట్లు ఎప్పుడు ఎక్కడ ఇచ్చాడో మీడియా ద్వార నిరూపించాలని సవాల్ చేశారు. లేనిచో చట్ట పరమైన చర్యలు తప్పవని ఎమ్మెల్యే తీవ్రంగా హెచ్చరించారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ తన పరువుకు భంగం కలిగేలా కాంగ్రెస్ పన్నిన కుట్రలో భాగమే భూవిక్రయ డ్రామా అని ఎమ్మెల్యే ఆరోపించారు. ఏది ఏమైనా మీడియాలో ఇలాంటి కథనాలు ప్రసారం చేసే ముందు సంబంధిత వ్యక్తి వివరణ తీసుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

# సైబరాబాద్‌లో అట్టహాసంగా తెలంగాణ రన్

- ప్రారంభించిన సైబారాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్
- హుషారెత్తించిన సినీ నటుడు విశ్వక్ సేన్, ఆశ్విన్, నటి నందిత శ్వేత
- పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు, యువత



2కె రన్‌ను ప్రారంభిస్తున్న సైబారాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 12, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల పీఎస్ పరిధిలోని హెచ్ఎంటీ గ్రౌండ్ తెలంగాణ రన్ అట్టహాసంగా జరిగింది. ఈ రన్‌కు ముఖ్య అతిథులుగా హజరైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, సైబరాబాద్ సీపీ స్టీఫెన్ రవీంద్ర, మేడ్చల్ మల్కాజ్ గిరి అడిషనల్ కలెక్టర్ అభిషేక్ ఆగస్త్య,, జోనల్ కమీషనర్ మమత, నిజాంపేట మేయర్ కొలన్ నీలాగోపాల్‌రెడ్డి తో





కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ప్రముఖ సినీ నటు లు విశ్వక్ సేన్, ఆశ్విన్, నటి నందిత స్వేత తెలంగాణ రన్‌లో పాల్గొని హుషారెత్తించారు. కుత్బుల్లాపూర్ మున్సిపల్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన తెలంగాణ రన్ చింతల్ బస్టాప్ మీదుగా ఐడీపీఎల్ నుంచి మున్సిపల్ గ్రౌండ్ వరకు సాగిన 2 కె రన్‌లో యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీలు సందీప్, బాలానగర్ డీసీపీ శ్రీనివాస రావు, ఏసీపీలు చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరెడ్డి, గంగారాం, రామలింగరాజు, డీసీలు మంగతాయారు, ప్రశాంతి, మున్సిపాలిటీ కమీషనర్లు శ్రీహరి, రామకృష్ణ రావు, సత్యనారాయణ, సీఐలు పవన్, ప్రశాంత్, క్రాంతి కుమార్, సుమన్, భాస్కర్, వెంకటరెడ్డి, నరహరి ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు, డివిజన్ల అధ్యక్షులు, సీనియర్ నాయకులు పెద్ద ఎత్తున 2000 మంది వరకు పాల్గొన్నారు. మాదాపూర్ జోన్‌లో 1500 మంది, బాలానగర్ జోన్‌లో 1500 మంది, రాజేంద్రనగర్ జోన్‌లో 2000 మంది, మేడ్చల్ జోన్‌లో 2000 మంది, శంషాబాద్ జోన్‌లో 2000 మంది వరకు పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్లు గడుస్తున్నా పట్టించుకోని విద్యుత్ అధికారులు

-చీకట్లో మగ్గుతున్న నజీభ్‌నగర్ గ్రామస్థులు
-ప్రభుత్వం చెప్తున్న 24 గంటల కరెంట్ నజీభ్‌నగర్‌కు వర్తించదా ?
-అధికారులు స్పందించాలని గ్రామస్తులు డిమాండ్



**మొయినాబాద్, జూన్ 12, ప్రభాతవార్త :**
గత నాలుగేళ్లుగా చీకట్లో మగ్గుతున్న నజీభ్‌నగర్ గ్రామస్థులు, పలుమార్లు విద్యుత్ అధికారులకు విన్నవించినా, పెడచెవిన పెడుతు గ్రామస్థుల మాటను లెక్కచేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. వివరాల్లోకి వెలితే మొయినాబాద్ మండలంలోని కాశీంబౌలి గ్రామ అనుసంధానమైన గ్రామం నజీభ్‌నగర్, గ్రామస్థుల గాథ ఇంతా అంతా కాదు, ఈ గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ సరపరా సరిగ్గాలేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎరుర్కొంటు, గత నాలుగేళ్ళుగా అధికారుల చుట్టు, తిరుగుతు చీకట్లోనే మగ్గుతున్నారు, నజీభ్‌నగర్ గ్రామస్థులు వార్త పత్రికతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా గ్రామంలో కరెంట్ సమస్య ఉందని అధికారులను కోరుతుండగా గత నాలుగేళ్ల క్రితం గ్రామంలో విద్యుత్ ఓల్టేజ్ సరిపోవడంలేదని ఒక దిమ్మను ఏర్పాటుచేసి నాలుగు విద్యుత్ బుడ్లను ఏర్పాటుచేసారు, కాని నేటికి వాటికి కనేక్షన్ ఇచ్చిన పాపాన పోలేదు, గ్రామస్థులు పలుమార్లు విద్యుత్ కార్యాలయం చుట్టు, చెప్పులు అరిగేలా తిరుగుతున్నా కనీసం చర్యలు తీసుకోవడంలేదని అంటున్నారు, గ్రామ సర్పంచ్ దృష్టికి తీసకేళినా మా సర్పంచ్‌కు నజీభ్‌నగర్ అంటే చిన్న చూపని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సందర్భంగా గ్రామానికి చెందిన, సర్దానగర్ మార్కెట్ కమిటి డైరెక్టర్ సోమ మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఎన్నో సార్లు, మండల ఏ.ఈ కి కలిసి సమస్యను విన్నవించినా రేపు,మాపు అంటు కాలం వెల్లదిస్తున్నారన్నారు, మా గ్రామంలో ప్రతి రోజు ఫీస్ ఎగిరిపోతుందని, మా గ్రామ లైన్‌మేన్‌కు ఫోన్‌చేస్తే, కనీసం ఇరువైనాలుగు గంటలు గడిస్తే గాని రాడని అప్పటి వరకు గ్రామంలోని ప్రజలు చీకట్లో ఉండాల్సిన దుస్దితి ఏర్పడుతుందన్నారు, మా గ్రామంలో ఊరుకు తాకూతు పంట పోల్లాలు ఉన్నాయని, రాత్రి అయితే, పురుగు, పాములు తేళ్ళు ఇంట్లోకి చాల సార్లు వచ్చాయని, కరెంట్ లేక విష నాగులు ఇంట్లోకి చోరబడినా తప్పని పరిస్దితుల్లో ఇంట్లోనే ఉండాల్సిందేనని మా గ్రామాని పై గ్రామ పంచాయితి గాని, అధికారులకు గాని చిన్ని చూపు ఉందన్నారు, ఇప్పటికైనా వార్త పత్రిక ద్వార మాగోడును అధికారులకు తెలువాలని మాట్లాడుతున్నామని, అధికారులు ఈ విషయం పట్ల స్పంచదించపోతే గ్రామస్దుల మంతా విద్యుత్ కేంద్రం ముందు, పరుపులు తెచ్చుకోని పడుకుంటామన్నారు, లేదంటే అధికారులు స్పందించకపోతే గ్రామస్థులమంతా ఊరు విడిచి వెళ్తామన్నారు,

## ఈవీఎం వీవి ప్యాట్ల భద్రతకు పటిష్ట చర్యలు

**- జిల్లా కలెక్టర్ హరీష్**



ఈవీఎం వీవీ ప్యాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, వివిధ పార్టీల నాయకులు.

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 12, (ప్రభాతవార్త) :**
ఎన్నికల నిర్వహణ కోసం ఉపయోగించే ఈవీఎం వివీ ప్యాట్ల భద్రతకు పటిష్ట చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ హరీష్ అన్నారు. సోమవారం జిల్లాలోని రాజేందర్ నగర్ ఈవీఎం గో డౌన్స్‌ను వివిధ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలు కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈవీఎం, వీవీ ప్యాట్ల భద్రత కోసం పటిష్ట చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈవీఎంలను ఎప్పటికప్పుడు తనిఖీ చేయడం జరుగుతుందని అన్నారు. జులై 1వ తేది వరకు పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల పనితీరు పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈవీఎంల బ్యాటరీలను మార్చి వాటిని సిద్దం చేయాలని సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఈవీఎంలు సిద్దంగా ఉండేల చూచడాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల్లో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

-కలెక్టరేట్ ముందు సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకుల ధర్నా

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 12, ప్రభాతవార్త**
గత ఎన్నికల్లో సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా నాయకులు ధర్నా నిర్వహించారు. సోమవారం ఉదయం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా నాయకుల ధర్నా జరిగింది. సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా మేడ్చల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. దశాబ్ది ఉత్సవాలు కాదు..ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగ పాల్గొన్న ఆ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం.అన్వేష్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని ఖర్చు చేస్తూ ప్రభుత్వ నిధులు (ప్రజా ధనాన్ని) దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలు ముందు పలు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆయన ఆరోపించారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అర్హులందరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలని, ఇల్లు లేని వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని, ఇళ్లు నిర్మించుకోవటానికి పది లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ ఖాళీలు భర్తీ చేయాలని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ వారిని పర్మినెంట్ చేయాలని అన్నారు. రైతులకు రుణ మాఫీ చేయాలన్నారు. దళితులకు మూడు ఎకరాల భూమిని పంపిణీ చేయాలని, ధరణిలో భూ సమస్యలను పరిష్కరించి సవరణలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

మేడ్చల్ డివిజన్ కార్యదర్శి వి.ప్రవీణ్ మాట్లాడుతూ రేషన్‌కార్డులు, పెన్షన్లు, రేషన్‌షాపుల ద్వారా 12రకాల నిత్యా వసర సరుకులు ఉచితంగ





మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ (ఎంఎల్) ప్రజా పంథా నాయకుల ధర్నా జరిగిన దృశ్యం

ఇవ్వాలన్నారు. ఒక్కొక్కరికి 10కిలోల ఉచితంగ సన్న బియ్యం ఇవ్వాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో ప్రగతి శీలా మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు డి.స్వరూప, జిల్లా అధ్యక్షురాలు బి.లక్ష్మిబాయి, జయమ్మ, గంగమ్మ, ఎండి ఖాజామి యా, శ్రీనివాస్, పలువురు పాల్గొన్నారు. ఆ తరువాత కలెక్టరేట్‌లో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మరెడ్డికి ఆ పార్టీ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.

## నేడు జిల్లాలో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ సంబరాలు

**-మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి జూన్ 12, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని 13న మంగళవారం జిల్లాలో తెలంగాణ మహిళా సంక్షేమ దినోత్సవ సంబరాలను జరుపుకుంటున్నట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగ మహిళా దినోత్సవ సంబరాలు వైభవంగ నిర్వహించటానికి ఏర్పాట్లు చేయాలన్నారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మహిళా దినోత్సవ సంబరాలను నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. నియోజకవర్గాల వారీగ మహిళా సదస్సులు నిర్వహించాలని సూచించారు. ఈ సదస్సులో అంగన్‌వాడీ టీచర్లు, సెర్ప్ సిబ్బంది, అందరు పాల్గొనేలా చూడాలన్నారు. ప్రభుత్వం మహిళల కోసం తీసుకుంటున్న సంక్షేమ కార్యక్రమాలను, అంగన్‌వాడీ టీచర్లకు, ఆశావర్కర్లకు, మహిళా ఉద్యోగులకు పెంచిన వేతనాలను పలు అంశాలను తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళా పథకాలను సదస్సులో వివరించాలని కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. ఈ సదస్సుల్లో జిల్లాకు చెందిన మంత్రి మల్లారెడ్డి, ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంత్‌రావు, భేతి సుభాష్‌రెడ్డి, కెపి వివేకానంద, ఎం.కృష్ణారావు, ఆయా నియోజకవర్గాల్లో పాల్గొంటారని కలెక్టర్ వివరించారు. రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి మేడ్చల్ నియోజకవర్గంలోని మేడ్చల్ జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగే మహిళా దినోత్సవం సదస్సులో పాల్గొంటారని, నియోజకవర్గాల వారీగ నిర్వహించే మహిళా దినోత్సవ వేడుకలు,సంబరాల నిర్వాహణకు సంబంధించి సంబంధిత జిల్లా అధికారులు తగు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. వీటిలో సంబంధిత ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొననున్నారు.

## మండుటెండలో పాఠశాలలు పునఃప్రారంభం



ఘట్‌కేసర్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి

**ఘట్‌కేసర్, జూన్ 12, ప్రభాతవార్త:**
వేసవి సెలవుల అనంతరం సోమవారం విద్యాసంస్థలు పునఃప్రారంభం అయ్యాయి. వేసవి సెలవులు గడిపిన విద్యార్థులు 50 రోజుల తర్వాత తిరిగి బడిబాట పట్టారు. ఘట్‌కేసర్ మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో టీచర్లు విద్యాబోధన మొదలుపెట్టారు. సర్కారు బడుల్లో ఈనెల 3 నుంచి నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో భాగంగా నూతన అడ్మిషన్లు చేయిస్తున్నారు. కాగా జూన్ నెలలో మృగశిర కార్తె వచ్చినప్పటికి ఎండల తీవ్రత తగ్గికపోవడంతో ఆందోళన వ్యక్తం అవుతున్నది. మండు వేసవిని తలపించేలా ఎండలు మండుతుండటంతో విద్యార్థులు ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ ఉచితంగా అందిస్తున్నారు. ఘట్‌కేసర్‌లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ఈపాఠశాలలో పదవతరగతి పరీక్షలకు 49 మంది హాజరు కాగా 31 మంది (63 శాతం) ఉత్తీర్ణత సాధించారు. కె.నందకిషోర్ 9 జిపిఏ సాధించి అత్యధిక మార్కులు పొందిన విషయం తెలిసిందే. కాగా ఇంకా పలు పాఠశాలకు పాఠ్యపుస్తకాలు, డ్రెస్సులు సరఫరా చేయాల్సి ఉన్నట్లు తెలుస్తోంది. కాగా ప్రైవేటు పాఠశాలలో ఫీజుల భారం పెరడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారు. స్కూళ్లు తెరవగానే పుస్తకాలు, డ్రెస్సులు, ఫీజులకు వేలాది రుపాయలు చెల్లించాల్సి ఉందని ఆర్థికంగా ఇబ్బందికర పరిస్థితులు నెలకొన్నాయని వారు వాపోతున్నారు.

## ప్రతి ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవాలి

**- మంత్రి సబితాఇంద్రారెడ్డి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 12, (ప్రభాతవార్త) :**
ప్రతి ఒక్కరు దైవ చింతనను అలవార్చుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. సోమవారం మహేశ్వరం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, తెలంగాణ ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి కరోళ్ల యశోద చంద్రయ్య ముదిరాజ్ నిర్మించిన మహంకాళి దేవాలయ ధ్వజ ప్రతిష్టాపన, మహకుంభాభిషేకం కార్యక్రమానికి జడ్పీ చైర్ పర్సన్ తీగల అనితా హరినాథ్‌రెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... దేవాలయాలు మానిసక ప్రశాంతతకు నిలయాలని ఆమె అన్నారు. ప్రతి ఒక్కరు దేవాలయాలలో ఒక గంట సమయాన్ని కేటాయించాలని అన్నారు. ప్రతి ఒక్కరిలో చేడు ఆలోచనలు పోయి మంచి ఆలోచనలు పుట్టుకోస్తాయని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో దేవాలాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే దూప, దీప నైవేద్యానికి రూ.8 కోట్లు వెచ్చించడం జరిగిందని అన్నారు. పురాతన కట్టడాలు, దేవాలయాలకు అధిక నిధులు కేటాయించడం జరిగిందనిన ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి డీప్యూటీ స్పీకర్ బండ ప్రకాష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జాతీయ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, గ్రామ సర్పంచి కరోళ్ల ప్రియాంక రాజేష్, ఎంపీటీసీ సుదర్శన్‌యాదవ్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు హనుమగల్ల చంద్రయ్య, సీనియర్ నాయకులు కార్నటి మనోహర్ ,నియోజకవర్గ కార్యదర్శి గుండెమోని అంజయ్యముదిరాజ్, మార్కెట్‌కమిటీ చైర్మన్ సురపాని సురేందర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ అనందం, సర్పంచులు థామస్‌రెడ్డి,మెగావత్ రాజు, జిల్లా రైతు సమన్వయ సమితి నాయకుడు కూస యాదయ్య పాల్గొన్నారు.



## ఆర్థిక లావాదేవీలు,ఆస్థి తగాదాలతో...

-తమ్ముని గొడ్డలితో నరికి చంపిన అన్న
-నాగసమందర్ గ్రామంలో దారుణం

**యాలాల జూన్ 12.ప్రభాతవార్త :** ఆర్థిక లావాదేవీలు,ఆస్థి తగాదాల కారణంతో ఓ అన్న తోడ పుట్టిన సొంత తమ్ముని గొడ్డలితో దారుణంగా నరికి చంపాడు.ఈ సంఘటన యాలాల పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగసముందర్ గ్రామంలో సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది.యాలాల ఎస్ఐ.ఎ.అరవింద్ కథనం ప్రకారం ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి...నాగసముందర్ గ్రామానికి చెందిన గుబ్బ లక్ష్మయ్య, అంజమ్మల కుమారులైన గుబ్బ వెంకటేశం,గుబ్బ రవిలకు సుమారు 5 ఎకరాల పొలం ఉంది.పొలాన్ని అన్నదమ్ములకు సరిగ్గా పంపకాలు జరగలేదు.గత కొన్నేళ్లుగా లక్ష్మయ్య చిన్న కుమారుడైన రవి అనుభవిస్తూ వస్తున్నాడు.సోమవారం మధ్యాహ్నం ఆస్థి విషయంలో ఇద్దరి అన్నదమ్ముల మధ్య వాగ్వాదం జరిగింది.ఒకరినొకరు దూషించుకున్నారు.ఈ క్రమంలో పెద్దవాడైన వెంకటేశం ఆవేశంతో సొంత తమ్ముడైన రవిని గొడ్డలితో మెడపై, ముఖంపై విచక్షణారహితంగా దాడి చేశాడు.తీవ్ర గాయాలపాలైన రవి(35)అక్కడికక్కడే మృతి చెందాడని ఎస్ఐ తెలిపారు.శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరు ప్రభుత్వ జిల్లా అస్పత్రికి తరలించి,మృతుని తల్లి అంజమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ.అరవింద్ తెలిపారు.ఈ ఘటనతో నాగసముందర్ గ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

## కెసిఆర్‌ను కలిసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**తలకొండపల్లి జూన్12,ప్రభాతవార్త :**
కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ డి –82 కాలువ నిర్మాణంలో భూములు కోల్పోయిన కల్వకుర్తి నియోజకవర్గం రైతులకు పెండింగ్‌లో ఉన్న రూ.8 కోట్ల నిధులను విడుదల చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌ను ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కోరారు.అదే విధంగా వివిధ రకాల కారణాల వల్ల నిలిచిపోయిన పెండింగ్ నష్టపరిహారాన్ని అందించేందుకు కృషి చేయాలని ముఖ్యమంత్రి కెసిఆర్‌కు విన్నవించారు.ఈ సందర్భంగా సిఎం సానుకూలంగా స్పందించి ఆర్థిక శాఖ కార్యదర్శి రామకృష్ణ రావుకు నిధులు మంజూరి చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

## సేవలకు సెల్యూట్...ప్రగతికి పట్టం

**-నాట్కో గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కు అవార్డు**

**-విద్యాశాఖ మంత్రి చేతుల మీదుగా ప్రదానం**



మంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకుంటున్న నాట్కో ట్రస్ట్ ప్రతినిధులు

**నందిగామ జూన్12,ప్రభాతవార్త :**
నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధితో పాటు సమాజ వికాసానికి సేవలందిస్తూ ప్రగతి బాటలు వేస్తున్న నాట్కో గ్రూప్ ఆఫ్ కంపెనీస్‌కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అవార్డు ప్రకటించింది. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి నాట్కో పరిశ్రమ జనరల్ మేనేజర్ సత్యనారాయణ,ఏజిఎం సాంబశివరావులకు అవార్డు ప్రదానం చేశారు. పారిశ్రామిక రంగంలో నాట్కో గ్రూప్ ఆఫ్ కంపెనీస్ అందిస్తున్న కృషికి అవార్డు దక్కిందని పరిశ్రమ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లాలోని ప్యాబ్‌సిటిలో అవార్డు బహుకరించినట్లు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి జూన్12,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన శివగల వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందాడంతో ఈ విషయం తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ తన ఉప్పల ట్రస్ట్ ద్వారా 3వేల రూపాయలను ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి జోగు రమేష్, వార్డు మెంబర్ చౌటి అనిత,ఎల్లయ్య,జోగు రామచంద్ర ,శివగల జంగయ్య,శివగల నరసింహ,శివగల యాదయ్య,జల్లల కృష్ణ,శివగల రవి,చౌటి మహేష్,గోపాల్ శ్రీశైలం ,శ్రీను,చెవిటి విజయ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## చంద్రునాయక్‌కు నివాళులర్పించిన ఎమ్మెల్యే



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే

**కడ్తాల్,జూన్ 12 ప్రభాతవార్త :**
కడ్తాల్ మండలం గానుగుమర్ల తండాకి చెందిన పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్యనాయక్ తండ్రి బాణావత్ చంద్రునాయక్ అనారోగ్యంతో పరమపదించారు. వారి పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటిసి దశరథ నాయక్, పిఎసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేష్, వైస్ ఛైర్మన్ సత్యం, రైతు అధ్యక్షులు జోగువీరయ్య, జిల్లా రైతు సమితి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు గూడూరు లక్ష్మీనరసింహారెడ్డి, హరిచంద్‌నాయక్,ఎంపిటిసి లచ్చిరాంనాయక్, పిఎసిఎస్ డైరెక్టర్ రమేష్, ఉపసర్పంచ్ పాండు, వార్డు సభ్యులు శ్రీనునాయక్, భీమన్‌నాయక్, నాయకులు పాండునాయక్,టిక్‌లాల్, సక్రు వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు దేశానికే ఆదర్శం



కుమ్మరిగూడలో కంటి అద్దాలు పంపిణీ చేస్తున్న సర్పంచ్

**షాబాద్, జూన్ 12, ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శంగా నిలిచిందని కుమ్మరిగూడ సర్పంచ్ పొనమోని కేతనరమేష్‌యాదవ్ తెలిపారు. సోమవారం మండల పరిధిలోని కుమ్మరిగూడ గ్రామంలో కంటి వెలుగు క్యాంపును ఆమె ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్న వారికి అద్దాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... పేదలందరికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని అమలు చేస్తుందన్నారు. గ్రామంలో వారం రోజుల పాటు కంటి వెలుగు క్యాంపు కొనసాగుతుందని, 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరు తప్పనిసరిగా కంటి పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశ్రిత, వైద్య సిబ్బంది, గ్రామస్థులు ఉన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి

**కడ్తాల్,జూన్ 12 ప్రభాతవార్త :** కడ్తాల్ మండలం కర్కల్‌పహాడ్ గ్రామ పంచాయతీ పరిధిలో గత ఎస్ఎస్‌ఫామ్ హౌస్‌లో తుంగతుర్తి గ్రామం కేతేపల్లి మండలం నల్గొండ జిల్లాకు చెందిన వల్లభుదాసు స్వరూప భర్త శ్రీనివాస్ ఇద్దరు కలిసి ఫార్మ్ హౌజ్ కూలీ పనులు చేసుకునేవారు. వారికి ఇద్దరు కుమారులు. సంతానం ఉన్నారు. పెళ్లి జరిగినప్పుడు మండి శ్రీనివాస్ బాగా మద్యం తాగి భార్యను వేధించేవాడు. ఈ విషయం పెద్దమనుషుల సమక్షంలో మాట్లాడిన శ్రీనివాస్ ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. సోమవారం ఉదయం సమయంలో స్వరూప (40) అనే వ్యక్తి అనుమానాస్పదంగా ఫార్మ్ హౌజ్‌లో చనిపోయి ఉంది. 11వ తేదీన శ్రీనివాస్ తన భార్యతో గొడవపడి వెళ్లిపోయాడని తెలిసింది. సమాచారం మేరకు కుమారుడు వెంకటేష్ వచ్చి చూసి వెంటనే తన తల్లిని పోస్టుమార్టం నిమిత్తం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మా అమ్మ మరణం విషయంలో మా నాన్న శ్రీనివాస్‌పై అనుమానం ఉందని దరఖాస్తు ఇవ్వగా ఎస్సై హరిశంకర్‌గౌడ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తెలంగాణ 2కె రన్‌కు విశేష స్పందన



పోలీస్‌స్టేషన్‌లో బొటన వేలుతో విజయసూచిక ప్రదర్శిస్తున్న దృశ్యం

**ఆమనగల్లు మండలంలో**

**ఆమనగల్లు, జూన్12, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం ఆమనగల్లు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కె రన్ కార్యక్రమం విజయవంతమైంది. ప్రజాప్రతినిధులు, అధికారులు, యువతీయువకులు, చిన్నారులు, విద్యార్థులు, మహిళలు, పురుషులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఆమనగల్లు సిఐ జాల ఉపేందర్ 2కె రన్ కార్యక్రమం పిలుపు మేరకు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రన్‌లో పాల్గొన్నారు. రన్‌లో పాల్గొన్న వారికీ పోలీస్‌శాఖ ప్రత్యేక టీషర్టులు పంపిణీ చేశారు. వందలాది మంది పట్టణంలోని జాతీయ రహదారిపై రన్ నిర్వహించగా ప్రధాన రహదారిపై సందడి నెలకొన్నది. ఈసందర్భంగా తెలంగాణ పోలీస్ వ్యవస్థపై పలువురు ప్రజా ప్రతినిధులు ప్రశంసల జల్లు కురిపించారు. అనేక అంశాలలో తెలంగాణ పోలీసులు దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈసందర్భంగా సిఐ ఉపేందర్ మాట్లాడుతూ ప్రజల భద్రతే పోలీసుల ధ్యేయంగా ముందుకు సాగుతున్నామన్నారు.కార్యక్రమంలో ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల ఎస్ఐలు సుందరయ్య, వెంకటేశ్, హరిశంకర్‌గౌడ్, ఆమనగల్లు మున్సిపాలిటీ కమీషనర్ శ్యాంసుందర్, ఛైర్మన్ రాంపాల్‌నాయక్, వైస్ ఛైర్మన్ భీమనపల్లి దుర్గయ్య, మార్కెట్ కమిటీ ఛైర్మన్ నాలాపురం శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ అనురాధ పత్యానాయక్, సర్పంచులు సోనశ్రీనునాయక్, లక్ష్మణ్‌నాయక్, ఎంపీటీసీ దోనాదుల కుమార్, శ్రీకాంత్‌సింగ్, కృష్ణానాయక్, చుక్క నిరంజన్‌గౌడ్, దేరంగుల వెంకటేశ్, రమేశ్‌నాయక్, భాస్కర్ పూసలి తదితరులు పాల్గొన్నారు.

**ఇబ్రహీంపట్నం మండలంలో..**

**ఇబ్రహీంపట్నం, జూన్ 12, ప్రభాతవార్త:** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఇబ్రహీంపట్నం మండలం కేంద్రంలోని గురుకులా విద్యాపీఠ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రన్‌ను నిర్వహించారు.



తెలంగాణ రన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి,డిసిపి శ్రీనివాస్

ఈ రన్‌ను ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి,డిసిపి శ్రీనివాస్ రావులు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.పోలీసులు,అధికారులు,యువత, పార్టీ నాయకులు భారీగా పాల్గొన్నారు.అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకవచ్చారని అన్నారు.ప్రతి రోజు వ్యాయామం,మార్నింగ్ వాక్,ఎక్స్‌సైజ్ వటివి అలవర్చుకుంటే ఆరోగ్యంగా ఉంటామన్నారు.పోలీస్ శాఖలో అనేక సంస్కరణలు తీసుకరావడంతో సేవల్లో కూడ ఉత్తమంగా ఉందన్నారు.కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటాచారి,ఏసిపి ఉమామహేశ్వర్ రావు,జిల్లా రైతు బంధు సమితి కో–ఆర్డినేటర్ లక్ష్మారెడ్డి,ఎంపిపి కృపేష్,డిసిసిబి వైస్ ఛైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య,మార్కెట్ కమిటీ ఛైర్మన్ చంద్రయ్య,వివిధ శాఖల అధికారులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**కొత్తూర్ పోలీసుల ఆధ్వర్యంలో...**

**కొత్తూర్, జూన్ 12, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం వస్తే నక్సలైట్ల రాజ్యం వస్తుందని ఆసాంఘిక శక్తులు చెలరేగి పోతాయని ఆనాడు సాకులు చూపి తెలంగాణ ఏర్పాటు అడ్డుకున్న ఆంధ్ర పాలకులు నేడు కేసీఆర్ నేతృత్వంలో అభివృద్ధి చేసి దేశంలోనే శాంతిభద్రతల విషయంలో నెంబర్‌వన్ రాష్ట్రంగా నిలబెట్టిన ఘనత ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ తెలిపారు. కొత్తూర్ పోలీస్ శాఖ ఇన్స్పెక్టర్ బాలరాజ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున్న 2కె రన్ కార్యక్రమాన్ని చేపట్టారు. కొత్తూర్ మున్సిపల్ జ్యోతిరావుపూలే విగ్రహం నుంచి అయ్యప్ప స్వామి టెంపుల్ వరకు 2కె రన్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ హాజరయ్యారు. అదేవిధంగా జిల్లా వైస్ ఛైర్మన్ గణేష్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్, ఎమ్మె సత్యనారాయణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ జెండా ఊపి 2కె రన్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఉద్యమ సమయంలో పోలీస్ పాత్ర ఎనలేని కృషి చేసిందన్నారు. ఉద్యమంలో ఆంధ్ర పాలకులు, ఆంధ్ర పోలీసులు ఉద్యమాన్ని అణిచివేసే ప్రయత్నం చేశారన్నారు. కానీ తెలంగాణ పోలీసులు ఎల్లవేళలా తమకు అంతర్గతంగా మద్దతు తెలిపారని గుర్తు చేసుకున్నారు. గత పాలకులు తెలంగాణ వస్తే రాష్ట్రం నక్సలైట్ రాజ్యాంగ మారుతుందని, ఆసాంఘిక శక్తులు చెలరేగి శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని ఈ రెండు సాకులు చూపించి రాష్ట్రాన్ని ఇవ్వకుండా అడ్డుకున్నారని గుర్తు చేశారు. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చాక మొట్టమొదటి పోలీసుశాఖలోనే సంస్కరణలు చేసి వేల కోట్ల రూపాయలు వెచ్చించి సాంకేతిక విప్లవంతో రాష్ట్రంలో శాంతి భద్రతలను కాపాడుతున్నారన్నారు. శాంతిభద్రతలు బాగా ఉంటేనే రాజ్యం అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రంలో ఇతర ప్రాంతాలకు దేశాలకు చెందినవారు పెట్టుబడులు పెట్టడానికి ఇక్కడకు వస్తున్నారని, శాంతి భద్రతల చలువేనని ఎమ్మెల్యే తెలిపారు. ఈకార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ డోలి రవీందర్, సర్పంచ్‌లు రమేష్‌గౌడ్, వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్ కోస్గి శ్రీనివాస్, సింగిల్ విండో ఛైర్మెన్ తోట రాజగోపాల్, ఎంపీటీసీ రాజేందర్‌గౌడ్, దేశాల జైపాల్, ఆంజనేయులుగౌడ్, సిటీ కేబుల్ వెంకటేష్, రవినాయక్, ఎస్సై శంకర్, బీఆర్ఎస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున్న వందల సంఖ్యలో హాజరయ్యారు.



జెండా ఊపి 2కె రన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం : జడ్పిటిసి జంగారెడ్డి

**కందుకూరు జూన్12,ప్రభాతవార్త :**
అన్ని వర్గాల ప్రజలకు సముచిత స్థానం అందిస్తున్న ఘణత ముఖ్య మంత్రి కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని జెడ్పిటిసి బి జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటి చేర్మెన్ సురసాని సురేందర్‌రెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని ముచ్చర్ల గ్రామంలో ఎమ్మెల్యే నిదులు రూ 10 లక్షలతో నిర్మించే వడ్డెరసంఘం భవన నిర్మానానికి స్తానిక సర్పచ్ ఇంజమూరి రాంచంద్రా రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ దేవరిశెట్టి చంద్రశేఖర్ లతో కలిసి శంకుస్తాపన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతు కేసిఅర్ నాయకత్వంలో రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు సహకారంతో అభివృద్ది సంక్షేమమే ధ్యేయంగా బిఅర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటు పడుతుం దన్నారు. మంత్రి సబితాఇంద్రారెడ్డి నాయకత్వంలో మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ది పధాన దూసుకు పోతుందని గ్రామాలలో మౌళిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తు సిసిరోడ్ల ఏర్పాటు, కులాయిల ద్వారా ఇంటింటికి తాగునీరు అందించడం, వ్యవసాయ రంగానికి ఉచిత కరంటు, రైతుబందు, రైతుభీమా, పథకాలను అమలు చేస్తుందన్నారు. బడుగు బలహీన మైనారిటీ కుటుంబాలలో అడపిల్లల పెళ్లికి ప్రభుత్వం రూ ఒకలక్ష నూటాపధహరు రూపాయలు అందిస్తుందన్నారు. నాన్యమైన విద్యావకాశాలు కల్పించిదన్నారు. ఉన్నతచదువులకు విదేశాలకు వెళ్ళే పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తుం దన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న బిఅర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నర్సింహ్మా, మాజీ సర్పంచ్ కాస నర్సింహ్మా, నాయకులు మన్నె జయేందర్, జి లక్ష్మినర్సింహ్మా రెడ్డి, దీక్షిత్‌రెడ్డి, కార్తీక్, డికెఅర్,విఘ్నేశ్వర్‌రెడ్డి, వడ్డెరసంఘం ప్రతినిధులు గ్రామస్తులు పాల్గొన్నారు.



ముచ్చర్ల వడ్డెర సంఘం భవననిర్మానానికి శంకుస్థాపన

### విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి



తిర్మలాపూర్‌లో విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేస్తున్న సర్పంచ్

**షాబాద్, జూన్ 12, ప్రభాతవార్త :**
విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని తిర్మలాపూర్ సర్పంచ్ శ్రీధర్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండల పరిధిలోని తిర్మలా పూర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, పెన్నులు అందజేశారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ...విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. తల్లి దండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని సూ చించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు, విద్యార్థులు ఉన్నారు.

### దశాబ్ది వేడుకల్లో డాన్స్‌ఐకాన్‌కు ఉత్తమ నృత్య అవార్డు



అవార్డు అందుకుంటున్న డాన్స్ ఐకాన్ స్టూడియో అర్జున్ బృందం

**ఘట్‌కేసర్, జూన్ 12, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది వేడుకల్లో డాన్స్ఐకాన్ నృత్య బృందం దూంధాం తెలంగాణా ప్రదర్శన అద్భుతంగా నిర్వహించింది. హైదరాబాద్ చిక్కడిపల్లిలోని త్యాగరాయ గానసభలో భారత్ ఆర్ట్స్ అకాడమీ, ఏబీసీ పౌండేషన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్‌లోని డాన్స్ఐకాన్ కళాకారులు పాల్గొన్నారు. బృంద కళాకారులు అర్జున్ ఆధ్వర్యంలో సభ్యులు 9 నిముషాల్లో బలగం చిత్రం సన్నివేశాన్ని ప్రదర్శించి అందరిని ఆకట్టుకున్నారు. ఇండియన్ ఐకాన్, తెలంగాణ ఐకాన్‌గా వచ్చి బలగం సన్నివేశాన్ని ప్రదర్శించిన అర్జున్‌ను నిర్వహకులు అభినందించారు. పోలీస్ హౌసింగ్‌బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్ కొలిటి దామోదర్‌గుప్త ముఖ్యఅతిధిగా విచ్చేయగా అసెంబ్లీ సెంట్రల్‌జోన్ ఏసీపీ రామదాసు తేజావత్, డాన్స్‌మాస్టర్‌ఒలేరి రంగమణి, నటుడు బాలాజీల చేతుల మీదుగా అర్జున్ బృందాన్ని శాలువాతో సన్మానించి అవార్డులు అందజేశారు. నృత్యంతో పాటు నటనలో రాణిస్తున్న అర్జున్‌ను వారు అభినందించారు. నిర్వహకులు లైన్ లలితారావు, కేవీ.రమణరావు తదితరులు పాల్గొన్నారు.

### నేడు మండలంలో పలు గ్రామాలకు కరెంట్ అంతరాయం

**మొయినాబాద్, జూన్ 12, ప్రభాతవార్త :** నేడు మండలంలోని పలు నరగామాలకు కరెంట్ అంతరాయం కలుగనున్నట్లు మండల ఏఈ బానోతు ఆము ఓ ప్రకటనలో తెలిపారు, సోమవారం ఆయన వార్త పత్రికతో మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలకు మంగళవారం ఉదయం 9గంటల నుండి, మధ్యహనం 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగన్నుట్లు తెలిపారు, తోల్కట్ట, కేత్తిరెడ్డిపల్లి గ్రామా రెవెన్యూలోని 11 కె.వి ఫిడర్, మైంటేనేన్స్ 33/11 కె.వి సర్వీస్ చేయబడుతుందని, వచ్చే వర్షకాలంలో ఆయా గ్రామాల ప్రజలకు విద్యుత్ అంతరాయ కలగకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామని, విద్యుత్ సరపరా నిలిచిపోయే గ్రామాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు, ఉదయం 9 గంటల నుండి 2 గంటల వరకు తోల్కట్ట గేటు నుండి, గ్రామస్తులకు, ఉన్నటువంటి ఫామ్‌హౌస్‌లకు విద్యుత్ నిలిచిపోతుందని, మధ్యహ్నం 2 గంటల నుండి, 5 గంటల వరకు మరికొన్ని గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందన్నారు, ఆ గ్రామాలు, అప్పరెడ్డి గూడ, గ్రామాలు ఈ గ్రామాల ప్రజలు మందస్తుగా ఇట్టి విషయాన్ని దృష్టిలో ఉంచుకోని సహకరించాల్సిందిగా కోరారు,

### కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- అన్నారం సర్పంచ్ రాములుగౌడ్**



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి లంకాల రాములుగౌడ్.

**షాద్‌నగర్, జూన్ 12, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారం గ్రామ సర్పంచి లంకాల రాములుగౌడ్ అన్నారు. సోమవారం ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచి లంకాల రాములుగౌడ్ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టి కంటి సమస్యతో బాధపడుతున్న ఎంతో మందికి ఉచిత వైద్య సేవలు అందిస్తూ కళ్లజోడ్లు సహితం అందజేస్తుందని ఆయన కొనియాడారు. కంటి సమస్యలు ఉన్నా చాలా మంది వైద్యం చేయించుకోలేక అలాగే ఉండే వారని ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడంతో ఎంతో మంది బీదవారు నేడు మెరుగైన వైద్యం చేయించుకుంటున్నారని అన్నారు. మన గ్రామంలో సహితం ఈ కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచి పృద్వీరాజ్, ఎంపీటీసీ దేవిహన్యనాయక్, డాక్టర్ సంధ్యారాణి, ఆఫ్తాల్మిక్ పార్థసారధి, ఏఎన్ఎం పి.నిర్మల, ఆశ వర్కర్స్ మంజుల, నిర్మల, మల్లమ్మ, అరుణ,, పద్మ, అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మీ, డీఈఓ మాధవి లత, కారోబార్ పాండు, వార్డు సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ట అనేది మహాలక్ష్మి అంశ

**-విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి రూ.2లక్షల విరాళం**

**కొత్తూర్, జూన్ 12, ప్రభాతవార్త :**
బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవము అనేది మహాలక్ష్మి అంశమని మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామంలో సర్పంచ్ అజయ్‌నాయక్, గ్రామస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన బొడ్రాయి, కోట మైసమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి 2లక్షల రూపాయలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బొడ్రాయి పండుగ నిర్వచనం అన్నారు. బొడ్రాయి అనేది గ్రామ దేవతలకు ప్రతినిధి అన్నారు. ఊరి భౌగోలిక పరిమాణం, ఊరి నిర్మాణంపైన ప్రజలందరికి అవగాహన కల్పించడం కోసమే ఈ పండుగ చేస్తారన్నారు. ప్రతి ఒక్కరు తమతమత మత ఆచారాలకు అనుగుణంగా దైవచింతనను కలిగి ఉండాలని, తద్వారా మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో అగ్గి రవిగుప్తా, గ్రామస్థులు ఉన్నారు.



బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

### పోలీసు శాఖ ఆధ్వర్యంలో 2కే రన్



2కే రన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే, అధికారులు, ప్రజాప్రతినిధులు

**కొడంగల్ రూరల్, జూన్ 12 (ప్రభాతవార్త) :**
తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పరిగి డీఎస్పీ కరుణసాగర్‌రెడ్డి ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించారు. కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి 2కే రన్‌ను ప్రారంభించి పోలీసు అధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులతో కలిసి పట్టణ శివారులోని బండెల ఎల్లమ్మ వరకు నడిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మనిషి ఆరోగ్యవంతంగా ఉండేందుకు నడక ప్రధానం అన్నారు. ప్రతీ ఒక్కరూ గంటపాటు ఆరోగ్యంగా ఉండేందుకు వాకింగ్ చేయడం అలవాటు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ కృష్ణన్, మున్సిపల్ కమిషనర్ ప్రవీణ్‌కుమార్, ఎస్సైలు ఏ.రవిగౌడ్, శంకర్, రమేశ్‌కుమార్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు రెండు జీవాలు మృతి



ఆర్థిక సహాయం అందజేస్తున్న పిఏసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేశ్ గుప్త

**ఆమనగల్లు, జూన్12, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం నుచ్చుగుట్టతండాలో ఆదివారం రాత్రి పిడుగుపడింది. ఘటనలో గ్రామానికి చెందిన రైతు, పీఏసిఎస్ డైరెక్టర్ దోల్యానాయక్‌కు చెందిన రెండు ఎద్దులు అక్కడికక్కడే చనిపోయాయి. సోమవారం డీసీసీబి డైరెక్టర్, ఉమ్మడి ఆమనగల్లు పీఏసిఎస్ ఛైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త పీఏసిఎస్ పాలకవర్గంతో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. రైతు దోల్యానాయక్‌కు రూ. 10వేలు నగదు ఆర్థిక సహాయం అందజేశారు. దాదాపు రూ. 2లక్షల విలువైన ఎద్దులను కోల్పోవడం బాధాకరమని వెంకటేశ్‌గుప్త ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని కోరుతూ స్థానిక పశువైద్యాధికారిని ఫోనులో కోరారు. కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ దోనాదుల సత్యనారాయణ, డైరెక్ట ర్లు వెంకటయ్య, శ్రీపాల్, రమేశ్, సీఈఓ దేవేందర్, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు గన్యానాయక్, రమేశ్‌నాయక్, చంద్రునాయక్, హీరాసింగ్, రవీందర్, సంజీవ్‌నాయక్, రవీందర్ నాయక్ తదితరులు ఉన్నారు.


IN THE COURT OF HON'BLE PRINCIPAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT. AT: L.B. NAGAR.
G.W.O.P. No. 40 of 2023

Between:
Smt. Nadikuda Chandrakala W/o Sri Nadikuda Yadaiah aged about 35 years, Occ:Household, having permanent address at H.No.2-68, Antharam Village, Chevella Mandal, R.R. District and presently residing at H.No.6-125, Bhavani Nagar, Shankarpally Village & Mandal, Rangareddy District. ...PETITIONER

VS.

All Concerned. ...RESPONDENTS

NOTICE

To whomsoever it may concern, the above named petitioner has filed the above O.P. U/s 8(2) of Hindu Minority and Guardianship act, 1956 R/W Sec. 29 of Guardians and Wards Act seeking permission of the court to permit her to dispose off petition Schedule described agricultural land in an extent of land adm. Ac.0.31 guntas comprising of Ac.0.11 guntas in Sy.No.348/A/2A & Ac.0.20 guntas in Sy.No.348/AA/2A belonging to Nadukudi Pavan Kumar Goud and in respect of Ac.0.31 guntas comprising of Ac.0.11 guntas in Sy.No.348/A/2AA & Ac.0.20 guntas in Sy.No. 348/AA/2AA belonging to Nadukudi Vineeth Kumar Goud of Aloor-I Village, Chevella Mandal, R.R. District standing in the names of her minor sons Master Nadikuda Pavan Kumar Goud and Master Nadikuda Vineeth Kumar Goud and it stands posted to 11.07.2023 for objections if any.

In case any body has got any objection in the above matter, they may appear at 10.30 A.M. on 11.07.2023 in the above court either in person or through an Advocate with their objections if any.

(BY ORDER OF THE COURT)

Sd/- P. RAM REDDY
Advocate
(Counsel for the Petitioner)



BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATIOR ERRAGADDA, AT: HYDERABAD (SOUTH).
A.B.R.C.F. NO. 517 OF 2019

Between :
M/s. KAPIL CHITS (HYD) PVT. LTD. FKBT25J-21, KHAIRATHABAD BRANCH ...DISPUTANT

AND

Mr. SYED ALEEMUDDIN & OTHERS ...OPPONENT

To,
1. MR. SYED ALEEMUDDIN, S/O. LATE SYED HAFFEZUDDIN, AGED ABOUT: 52 YEARS, OCC: HEAD CONSTABLE - - STAFF NO. 201829 TSRTC ZONEL TRAINING COLLEGE HAKIMPET, R/O. H.NO. 18-1-510/10, PHOOLBAGH, CHANDRAYAN GUTTA, HYDERABAD, TELANGANA.
2. IMTIAZUDDIN SYED, S/O: AZIZUDDIN SYED LATE, AGED ABOUT 48 YEARS, OCC: CONSTABLE - S2 STAFF NO. 205119 -- TSRTC FALAKNUMA BUS DEPOT ENGINE BOULI HYDERABAD, R/O. H.NO.19-4-372/12, BAHADURPURAM, HYD, HYDERABAD, TELANGANA.
3. FAIZ MOHAMMAD, S/O: SHAIK MOHD LATE, AGED ABOUT 51 YEARS, OCC: CONSTABLE-S2 STAFF NO. 253693 TSRTC RAJENDRANAGAR DEPOT, R/O. H.NO.3-73, PATEL GUDA VILLAGE, SHABAD MANDAL, RANGA REDDY DISTRICT,TELANGANA.
4. YOUSUF ALI SYED, S/O: ZAHED ALI SYED LATE, AGED ABOUT 51 YEARS, OCC: DRIVER GR-I STAFF NO. 203796 - - TSRTC FALAKUNAMA DEPOT ENGINE BOWLI HYDERABAD, R/O. H.NO.6-40, PAHADISHAREEF, CHANDRAYANGUTTA, KESHOGIRI, HYDERABAD, TELANGANA.
5. ANSARI ADIL MOHAMMAD, S/O: IQBAL AHMED ANSARI MOHD, AGED ABOUT 53 YEARS, OCC: CONSTABLE -- STAFF NO. 201828 -- TSRTCRAJENDRANAGAR BUS DEPOT HYDERABAD, R/O. H.NO.11-113, OSMAN NAGAR SHAHEEN NAGAR, BALAPUR SAROOR NAGAR MANDAL, RANGAREDDY DISTRICT, TELANGANA.

Whereas the above named Plaintiff has instituted a suit against you for recovery of money of Rs.3,63,404/-. You are hereby summoned to appear in the above court in person or by an advocate duly instructed on the 27-06-2023 at 03:00 PM filing which the matter will be decided exparte in accordance with law.

By order of the court.

B. SRIHARI,
ADVOCATE,
HYDERABAD.

## గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తాం

### -పరిగి ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**చౌడాపూర్ 12,ప్రభాతవార్త :**
పరిగి నియోజకవర్గం శాసన సభ్యుడు మహేష్ రెడ్డి చేపట్టిన పల్లెబాట కార్యక్రమాన్ని 3వ రోజు మండల పరిధిలోని పలు గ్రామాలలో నిర్వహించారు.ప్రజల సమస్యలు తెలుసుకుని, పరిష్కరించడానికి కృషి చేస్తానని,గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మహేష్ రెడ్డి అన్నారు.సోమవారం చౌడపూర్ మండల పరిధిలోని అడవి వెంకటాపూర్ ,బజ్జ నాయక్ తండ,కొత్తపల్లి ,వీరాపూర్,లింగంపల్లి పలు గ్రామాలలో పల్లెబాట కొనసాగింది.ప్రభుత్వం అందజేస్తున్న పథకాల గురించి ప్రజలకు వివరించారు.గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ప్రభుత్వం రైతులకు అండగా రైతుబంధు,రైతు బీమా పథకాలను అందిస్తుందని, కళ్యాణలక్ష్మి, షాదీముబారక్,ఆసర పెన్షన్ల పథకాల ద్వారా ప్రజలకు లబ్ధి చేకూరుతుందని ఏ రాష్ట్రంలో లేని విధంగా గ్రామపంచాయతీలను అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నామని మహేష్ రెడ్డి తెలిపారు.పలు గ్రామాలలో కొన్ని లక్షల వ్యయంతో సిసి రోడ్లు,డ్రైనేజీల నిర్మాణ పనులకు నిధులు విడుదల చేస్తానన్నారు.కార్యక్రమంలో జడ్పిటిసి రాందాసు,ఎంపిపి సత్యహరిచంద్ర,పిఎసిఎస్ వైస్ చైర్మన్ నాగరాజు,పార్టీ నాయకులు వీరారెడ్డి,జనార్ధన్ రెడ్డి,మఠం రాజశేఖర్,వెంకట్ ,అశోక్,మేఘ్య,జుబేర్,నరసింహ శంకర్ పలు గ్రామాల సర్పంచ్‌లు ,ఎంపిటిసిలు మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### మేకగూడ నూతన గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ

-పూజల్లో పాల్గొన్న సర్పంచ్,నాట్కో ప్రతినిధులు




మేకగూడలో నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమిపూజ చేసిన సర్పంచ్,నాట్కో ప్రతినిధుల దృశ్యం

**నందిగామ జూన్12,ప్రభాతవార్త :**
నందిగామ మండలం మేకగూడ గ్రామంలో సోమవారం నాట్కో ట్రస్ట్ సహకారంతో సుమారు రూ.30లక్షలతో నిర్మిస్తున్న నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి సర్పంచ్ పాండురంగారెడ్డి -స్వాతి దంపతులు భూమిపూజ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నాట్కో ప్రతినిధి సాంబశివరావు,డిసిసిబి డైరెక్టర్ కంకంటి మంజులారెడ్డి,నాట్కోట్రస్ట్ ప్రతినిధులు హాజరైయ్యారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి రమావత్ రాజునాయక్, ఉప సర్పంచ్ ఆశ్విని,వార్డు సభ్యులు సూక్యానాయక్‌తో పాటు వార్డు సభ్యులు,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పద్మారెడ్డి, నోముల గోపాల్ రెడ్డి,గ్రామస్థులు,తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మతులు చేసిన ఎస్ఐ



రోడ్డు మరమత్తులు చేయిస్తున్న పోలీస్ సిబ్బంది

**బొంరాస్‌పేట్,జూన్12,ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని భూలక్ష్మమ్మ చౌరస్తాలో వర్షాలకు రోడ్డుపై ఏర్పాడిన గుంతలో నీరు నిలిచి ప్రజలకు ఇబ్బంది కలుగుతుండడంతో ఎస్ఐ శంకర్ ట్రాక్టర్,జేసిబి సహాయంతో సొంతంగా మరమత్తులు చేయించారు.ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ప్రజల భద్రత కోసం మరమత్తుల పనులు చేయడం జరిగిందని ఎస్ఐ శంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగ్రోస్ రైతుసేవ కేంద్రాలలో ఫర్టిలైజర్ విత్తనాల స్టాక్ రిజిస్టర్ల పరిశీలన



రికార్డులను పరిశీలిస్తున్న డిఎఒ గోపాల్.

**బొంరాస్‌పేట్,జూన్12,ప్రభాతవార్త :**
వికారాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామంలో ఆగ్రోస్ రైతుసేవ కేంద్రంను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎరువులు, విత్తనాల స్టాక్ రిజిస్టర్లను పరిశీలించడం జరిగిందన్నారు.రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన రశీదును తీసుకోవాలన్నారు.అలాగే పర్టిలైజర్ దుకాణాలలో నకిలీ విత్తనాలను అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో దుకాణం యాజమానులు,రైతులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల సమావేశం

**కడ్తాల్,జూన్ 12 ప్రభాతవార్త :** కడ్తాల్‌మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. సమావేశానికి కడ్తాల్ ఎంపిపి కమ్లిమొత్య నాయక్ హాజరయ్యారు. కడ్తాల్ ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దశాబ్ది ఉత్సవాలలో సీఎం కెసిఆర్‌కు ఎంతో ఇష్టమైన కార్యక్రమం పల్లె ప్రగతి దినోత్సవం. 15న జరగబోయే పల్లె ప్రగతి ప్రోగ్రామ్‌ను విజయవంతం చేయాలన్నారు. రేపు జరగబోయే మహిళ సంక్షేమ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని అలాగే ఉత్సవాల్లో ప్రతి ఒక్క కార్యక్రమం చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ రామకృష్ణ, ఎంపిఓ మధుసూదనాచారి, ఏఈఈ శ్రావ్య, పంచాయతీ కార్యదర్శులు, ఈజెస్ స్టాఫ్ పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన అధికారులు

## దేవతా విగ్రహాల ప్రతిష్టాపన



హోమం నిర్వహిస్తున్న భక్తులు.

**బొంరాస్‌పేట్,జూన్11,ప్రభాతవార్త :**
బొంరాస్‌పేట్ మండలం ఏర్పుమళ్ల గ్రామంలో సోమవారం నుండి బుధవారం వరకు ఆంజనేయస్వామీ ధ్వజస్థాంభం,విగ్రహాల ప్రతిష్టాపన ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని నిర్వహకులు,గ్రామప్రజలు,పెద్దలు తెలిపారు.ఈ ఉత్సవాల్లో మొదటి రోజు సోమవారం నాడు ఉదయం మహగణపతి పూజతో ప్రారంభమై స్వస్తి పుణ్యాదావాచనము,యాగశాల ప్రదక్షణ పూర్వకక పూజలు, యాగశాల ప్రవేశం,పంచగన్య ప్రాసాన,అంకురార్పణ,ఋత్విక్ వరణ అకండ దీపారాదన వాస్తు,యోగిన,నవగ్రహ క్షేత్రపాలక సర్వతోభత్ర మండప ఆవాహన పూజలు,అగ్ని ప్రతిష్ఠ గణపతి హోమం,వాస్తు హోమం మంత్రపుష్ప ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు.తీర్ధ ప్రసాదాలను భక్తులకు వితరణ,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.సాయంత్రం 6గంటలకు మండపపూజ వాస్తు,యోగిని,నవగ్రహ హోమములు, 7గంటలకు ప్రతి ఇంటి నుండి బిందెలతో నీళ్ల తీసుకువచ్చి జలాదివాసము మంత్రపుష్పం మంగళ నిరాజనం నిర్వహించడం జరిగిందని తెలిపారు.రెండవ రోజు కార్యక్రమానికి గ్రామప్రజలు,పెద్దలు,యువకులు,పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏర్పుమళ్ల గ్రామప్రజలు,పెద్దలు,యువకులు,భక్తులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ పేదలకు వరంలాంటిది : జెడ్పిటిసి జంగారెడ్డి



లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న జెడ్పిటిసి జంగారెడ్డి

**కందుకూరు, జూన్ 12, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి సహాయనిది పేదలకు వరంలాంటిదని కందుకూరు జడ్పిటిసి బొక్క జంగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండల పరిదిలోని ముచ్చర్ల, గుమ్మడవెళ్ళిచ దావూద్‌గూడ గ్రామాలకు చెందిన నలుగురు లబ్దిదారులకు మంజూరైన రూ 1.70 లక్షల విలువచేసే ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను ఎంపిడిఓ కార్యాలయంలోని తన చాంబర్‌లో అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు అనారోగ్య సమస్యలతో బాదపడుతు అర్థిక ఇబ్బందులను ఎదుర్కోంటున్న పేదకుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ పథకం ద్వారా అందిస్తున్న ఈ సహాయం ఆయా కుటుంబాలకు ఉరటనిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మార్కెట్ కమిటీ చేర్మెన్ యస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మన్నె జయేందర్‌ముదిరాజ్, మండల ఎంపిటిసిల సంఘం అధ్యక్షులు యస్ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు కార్తీక్, డి క్రిష్ణారెడ్డి, మస్కు బాబు, విఘ్నేశ్వర్‌రెడ్డి, దీక్షిత్‌రెడ్డి, తో పాటు అయా గ్రామాల నాయకులు లబ్దిదారులు పాల్గోన్నారు.

## దేవాలయాల నిర్మాణాలతో గ్రామాల్లో ఆధ్యాత్మికత పెరుగుతుంది

### - కేశంపేట ఎంపిపి రవీందర్‌యాదవ్



పూజలు చేస్తున ఎంపీపీ, తదితరులు

**షాద్‌నగర్, జూన్ 12, (ప్రభాతవార్త) :** గ్రామాల్లో దేవాలయాలు నిర్మించడం ద్వార ఆధ్యాత్మికత పెరుగుతుందని అని కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని నాగులపల్లి గ్రామంలో సోమవారం భీరప్ప దేవాలయ విగ్రహప్రతిష్టాపన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కేశంపేట ఎంపీపీ రవీందర్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, నిర్వహకులు ఎంపీపీని ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సమాజంలో కుల ఆచార వ్యవహారాలను సంరక్షించుకునేందుకు ప్రజలు ఎల్లవేళల ఆధ్యాత్మికంగా సంసిద్ధంగా ఉండాలని, తద్వారా సంప్రదాయ వ్యవహారాలను ఎన్నటికి మర్చిపోకూడదని అన్నారు. భీరప్పస్వామి పండగలకు పురాతన కాలం నుంచి ఎంతో ప్రాధాన్యత ఉందని, ఇలాంటి పండగల ద్వార గ్రామాల్లో ఆధ్యాత్మిక ధోరణి పెరుగుతుందని అన్నారు. గ్రామాల్లో ఇలాంటి వాతావరణం నెలకొనడం ఎంతో శుభసంకేతమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఈటగణేష్, నాగులపల్లి గ్రామస్థులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో కుల వ్యవస్థను నిర్మూలించిన వ్యక్తి బసవేశ్వరుడు



షాబాద్‌లో బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీ బీబీ పాటిల్, అరికెపూడి గాంధీ, పట్నం మహేందర్‌రెడ్డి

**షాబాద్, జూన్ 12, ప్రభాతవార్త :**
సమాజంలో కుల వ్యవస్థను వర్ణ్ణబేదాలను, లింగ వివక్షతను సమూలంగా వ్యతిరేకించిన ఏకైక వ్యక్తి ఒక బసవేశ్వరుడని జహీరాబాద్ ఎంపి బీబీ పాటిల్, రాష్ట్ర ప్రభుత్వ విఫ్ అరికపూడి గాంధీ, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి తెలిపారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలోని బసవేశ్వరుని విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే కాలె యాదయ్య, షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్, బీసీ కమీషన్ మెంబర్ శుభప్రద్ పటేల్, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్‌లు హాజరై బసవేశ్వరుడి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... 12వ శతాబ్ధంలోనే బసవేశ్వరుడు అభినవ మంటపం ఏర్పాటు చేసి స్త్రీలు, పురుషులకు సమాన హక్కులను కల్పించేందుకు కృషి చేశాడు. అనాడే హరిజనులకు ఆలయ ప్రవేశం, సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారన్నారు. అలాంటి మహనీయుడు సూచించిన మార్గంలోనే అందరూ నడుచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, రాష్ట్ర హాకీ చైర్మెన్ కొండ విజయ్‌కుమార్, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పట్నంశెట్టి జ్యోతిరవికుమార్, సర్పంచ్ సుబ్రమణేశ్వరి, సంఘం సభ్యులు లింగప్ప, శ్రీకరప్ప, మల్లిఖార్జున్,ప్రదీప్, నవీన్, బస్వరాజ్, పర్శవేది, ప్రవీణ ,శేఖర్, సంతోష్, సందీప్, రవి, విశ్వనాథ్, రమేష్, దీపక్, సర్వేష్, రాజేష్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే భూమి కబ్జా చేయలేదు...ఖరీదు చేశాడు

**-విద్యావంతుడైన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తప్పుడు ఆరోపణలు చేస్తే ఎలా ?**
**-ప్రవీణ్ కుమార్ ఆరోపణలను ఖండించిన బిఆర్ఎస్ నాయకులు**



సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**శంషాబాద్ జూన్12,ప్రభాతవార్త :**
ఘాన్సీమియా గూడలో రైతుల భూములను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కబ్జా చేశాడని గోల్డ్ స్టోన్ ప్రసాద్ గిఫ్ట్‌గా ఇచ్చాడని బిఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన ఆరోపణలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొడిగంటి చంద్రారెడ్డి స్థానిక సర్పంచ్ దేవిక జగన్ గౌడ్,ఎంపిటిసి సభ్యుడు పూసలపాటి యాదయ్య గౌడ్,రేణుక ఎల్లమ్మతల్లి దేవాలయ కమిటీ చైర్మన్ గుగ్గిళ్ల రామనాథ ముదిరాజ్ మాట్లాడుతూ....ఐపిఎస్ అధికారిగా బాధ్యతలు నిర్వహించిన విద్యావంతుడైన ప్రవీణ్ కుమార్ అంటే తమకు గౌరవం ఉన్నదని కానీ ఆయన ఘాన్సీమియా గూడ భూముల విషయంలో వాస్తవాలు తెలుసుకోకుండా ఎవరో చెప్పిన మాటలు విని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్‌పై ఆరోపణలు చేయడం సమంజసం కాదని పేర్కొన్నారు.ఆ భూముల విషయంలో గోల్డ్ స్టోన్ సంస్థకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు రావడంతో కొంతమంది రైతులు భూములు అమ్ముకున్నారని మిగిలిన రైతులకు గోల్డ్ స్టోన్ ప్రతినిధులతో ,ప్రభుత్వ అధికారులతో మాట్లాడి పట్టాలు ఇప్పించడానికి ప్రకాష్ గౌడ్ తీవ్రంగా కృషి చేశారన్నారని వారు వివరించారు.ప్రస్తుతం రైతుల వద్ద ఉన్న 70 ఎకరాల భూమికి సంబంధించి రైతులకు త్వరలోనే పట్టాలు ఇప్పించడానికి ప్రకాష్ గౌడ్ అన్ని ఏర్పాట్లు చేశారని తహసీల్దార్ ఆర్డీవో కలెక్టర్ స్థాయి నుండి ఫైలు సీపీఎల్‌ఏకు చేరిందని వారు వివరించారు.రైతులకు ప్రభుత్వం పట్టాలు అందజేస్తే ప్రకాష్ గౌడ్‌కు మంచి పేరు వస్తుందని దురుద్దేశంతో బిఎస్పీ కాంగ్రెస్, బిజెపి నాయకులు అసత్య ప్రచారం చేస్తూ పనులు జరగకుండా అడ్డుపడుతున్నారని చంద్రారెడ్డి రామనాథ ముదిరాజ్ జగన్ గౌడ్ యాదయ్య గౌడ్ ఆరోపించారు.రైతుల మంచి కోరేవారైతే వాస్తవాలు తెలుసుకొని పోరాటానికి మద్దతు ఇవ్వాలని కాని దశాబ్దాల తరబడి పెండింగ్‌లో ఉన్న పని జరుగుతూ రైతుల చేతికి పాసుబుక్కులు వచ్చే సమయంలో ఆటంకాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం సమంజసం కాదని హెచ్చరించారు.ఏ పార్టీ నాయకులైన వాస్తవాలు తెలుసుకొని ఆరోపణలు చేస్తే తాము కూడా స్వాగతిస్తామని తప్పుడు ఆరోపణలు చేస్తే తిప్పకొడతామని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఖరీదు చేసిన భూమి పత్రాలను వారు విలేకరులకు చూపించారు.విలేకరుల సమావేశంలో హమీదుల్లా నగర్ సర్పంచ్ వట్టెల సతీష్ యాదవ్,చిన్న గోల్కొండ సింగిల్ విండో చైర్మన్ దవణాకర్ గౌడ్,ఘాన్సీమియా గూడ పంచాయతీ సభ్యుడు నీరటి నరేష్ ముదిరాజ్,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవుల పల్లి శ్రీనివాస్,మండల యువత అధ్యక్షుడు నందిగామ రాజశేఖర్ గౌడ్,సిద్దు గౌడ్,శివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలి: మంత్రి మల్లారెడ్డి



కాచవాని సింగారంలో జరిగిన మల్లారెడ్డి ట్రోఫి క్రికెట్ టోర్నమెంటులో విజేతగా నిలిచిన చౌదరిగూడ జట్టుకు ట్రోఫిని అందజేస్తున్న మంత్రి మల్లారెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, జూన్ 12, ప్రభాతవార్త:**
గేలుపోటములతో నిమిత్తం లేకుండా ప్రతి క్రీడాకారుడు క్రీడల్లో రాణించేందుకు కృషి చేయాలని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారంలో గత మూడు రోజులుగా నిర్వహించిన మల్లారెడ్డి ట్రోఫీ క్రికెట్ టోర్నమెంటు ఆదివారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి మల్లారెడ్డి హాజరై చౌదరిగూడ, కాచవాని సింగారం జట్ల మధ్యన జరిగిన ఫైనల్ మ్యాచ్‌ను మంత్రి వీక్షించారు. ఫైనల్ పోటీలో విజేతగా నిలిచిన చౌదరిగూడ క్రికెట్ జట్టుకు ట్రోఫీతో పాటు 50 వేల రూపాయల ప్రైజ్‌మనీని అందజేశారు. రన్నరఫ్‌గా నిలిచిన కాచవాని సింగారం క్రికెట్టు జట్టుకు 25 వేల నగదుతో పాటు ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించేందుకు నిరంతరం సాధన చేయాలని అన్నారు. క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకుడు భద్రారెడ్డి, మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేష్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, ఘట్‌కేసర్ మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచులు కొంతం వెంకట్ రెడ్డి, ఒరుగంటి వెంకటేశ్ గౌడ్, యాదయ్య, మున్సిపల్ కౌన్సిలర్ బండారి అంజి, నాయకులు బైరు రాములు గౌడ్, డి. బిక్షపతి గౌడ్, బొడ్డు నాగార్జున, క్రికెట్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## దండుగడ్డ గ్రామంలో అంగరంగ వైభవంగా బొడ్రాయి,ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన

-పాల్గొన్న ఉమ్మడి రంగారెడ్డి డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి



పూడూరు మండలం దండుగడ్డ గ్రామ హనుమాన్ మందిరంలో పూజలు చేస్తున్న డిసిసిబి చైర్మన్ మనోహర్‌రెడ్డి,సత్యనారాయణరెడ్డి తదితరులు

**పూడూరు, జూన్ 12, ప్రభాతవార్త :**
పూడూరు మండల పరిధిలోని కొత్తపల్లి అనుబంధ గ్రామం దండుగడ్డలో సోమవారం బొడ్రాయి,ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరిగాయి.మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా గత రెండు రోజులపాటు సామూహిక యజ్ఞాలు నిర్వహించగా,చివరిరోజు వేద పండితుల మంత్రోత్సరణల మధ్య ధ్వజస్తంభం,బొడ్రాయి ప్రతిష్ఠాపన కార్యక్రమాలతో పాటు స్థాపిత దేవతా పూజలు,హోమాలు,గర్త సంస్కారం,యంత్ర ప్రతిష్ఠ, దృక్‌బలిదిక్‌బలి,పూర్ణాహుతి,అలంకారం హారతి అవభృత్‌స్నానం, ఆశీర్వచనం,తీర్థ ప్రసాద వితరణ,ఋత్విక్ సన్మానం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్బంగా ఉమ్మడి రంగారెడ్డిజిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి,మాజీ జడ్పీటీసి సంధ్యా సత్యనారాయణరెడ్డితో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం డిసిసిబి చైర్మన్ మాట్లాడుతూ ప్రతిఒక్కరు దైవచింతనకు కొంత సమయాన్ని కేటాయించాలని సూచించారు.ఈ సందర్బంగా హాజరైన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమాలు నిర్వహించగా,ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.రాత్రి సమయంలో వివిధ గ్రామాల భజన మండలీలు పాల్గొని రాకంచెర్ల శ్రీ వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు. దీంతో గ్రామం అంతా రామ నామ స్మరణతో మార్మోగింది.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పాపిరెడ్డి,బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ శ్రీశైలంగౌడ్, నాయకులు గంగాధర్‌గౌడ్, వెంకట్‌రెడ్డి,యాదయ్య,సిరాజ్,బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ గోదాము నిర్మాణానికి ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి శంకుస్థాపన



గోదాము నిర్మాణానికి శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి

**యాచారం, జూన్ 12 ప్రభాతవార్త**
యాచారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో రూ. 54 లక్షల వ్యయంతో చేపట్టిన గోదాము నిర్మాణ పనులకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి సోమవారం శంఖుస్థాపన, భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటుందన్నారు. రైతులకు రైతుబంధు, రైతు భీమా, రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు రైతుల సౌకర్యార్థం గోదాముల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తుందన్నారు. సహకార స ంఘాల ద్వారా రైతులకు కల్పిస్తున్న సౌకర్యాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కెసిఆర్ వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి, డీసీవో ధాత్రిదేవి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మారెడ్డి, వైస్ చైర్మన్ కొత్తకురుమ సత్తయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య, ఎంపిపి కొప్పు సుకన్య భాష, జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్, కార్యదర్శి పాశ్చ భాష, డైరెక్టర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు మన పాలనే కావాలంటున్నారు

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**
**- పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కే రన్ కార్యక్రమం**
**- హాజరైన పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, యువకులు**




2కె రన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

**షాద్‌నగర్, జూన్ 12, (ప్రభాతవార్త) :**
తెలంగాణ రాష్ట్రం వస్తే ఇక్కడి నాయకులకు పరిపాలన సాధ్యం కాదని, శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయని మాట్లాడిన నేతలు నేడు మన పాలనే దేశానికి అవసరం అంటున్నారని ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ అన్నారు. ముఖ్యంగా శాంతి భద్రతల విషయంలో దేశానికే ఆదర్శంగా నిలిచే స్థాయికి మన తెలంగాణ చేరుకుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం పోలీస్ శాఖ ఏసీపీ కుషాల్కర్ ఆధ్వర్యంలో సీఐ నవీన్‌కుమార్ పర్యావేక్షణలో ఏర్పాటు చేసిన 2 కే రన్ కార్యక్రమం స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి స్టేడియం వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి వారితో పాటు స్టేడియం వరకు 2కే రన్ చేశారు. ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుతో పోలీస్ వ్యవస్థలో చాలా మార్పులు చోటు చేసుకున్నాయి. పరిపాలన సౌలభ్యంలో భాగంగా పోలీస్ వ్యవస్థ చాలా పటిష్టంగా తయారై ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో పోలీస్ వ్యవస్థ బలోపేతం కావడంతో సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెంది నేడు దేశానికే ఆదర్శంగా మారిందని అన్నారు. శాంతిభద్రతలు సక్రమంగా ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు. అదేవిధంగా ఏసీపీ కుషాల్కర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు మన ప్రాంత ఉద్యోగులకు సరియైన ప్రాధన్యత ఉండేది కాదని, ప్రస్తుతం ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి వల్ల ఆ సమస్య తీరిపోయిందని అన్నారు. ముఖ్యంగా కిందిస్థాయి పోలీస్ సిబ్బందిని చాలా చిన్నచూపు చేసేవారని గత అనుభవాలను తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాడితే నక్సలిజం పెరుగుతుందని, శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని ఎన్నో అన్నారు కానీ ఈ 9 ఏళ్లలో దేశానికే ఆదర్శంగా నిలిచే స్థాయికి మన రాష్ట్రం ఎదిగిందని ఆయన అన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కె రన్ కార్యక్రమానికి పట్టణ మున్సిపల్ చైర్మన్ నరేందర్, ఎంపీపీ ఖాజాఇద్రీస్, జడ్పీటీసీలు వెంకట్‌రాంరెడ్డి, తాంద్రవిశాల శ్రావణ్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకన్న, ఎంపీడీఓ వినయ్‌కుమార్, ఎంఈఓ శంకర్‌రాథోడ్,, రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్సైలు, పట్టణ ప్రముఖులు, కౌన్సిలర్లు, యువకులు తరలి వచ్చారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2కె రన్ కార్యక్రమానికి పట్టణ మున్సిపల్ చైర్మన్ నరేందర్, ఎంపీపీ ఖాజాఇద్రీస్, జడ్పీటసీలు వెంకట్‌రాంరెడ్డి, తాంద్రవిశాల శ్రావణ్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, ఎంపీడీఓ వినయ్‌కుమార్, ఎంఈఓ శంకర్‌రాథోడ్,, రూరల్ సీఐ సత్యనారాయణ, ఎస్సైలు, పట్టణ ప్రముఖులు, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ నాయకులు,యువకులు తరలి వచ్చారు.